విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కు సంపూర్ణంగా అమలు జరిగేలా రాష్ట్ర వ్యాప్తం గా 175 నియోజక వర్గాల్లో ఆయా జిల్లాల ఇంచార్జ్ మంత్రుల అధ్యక్షతన నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ఆదివారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన సర్వేపల్లి నియోజక వర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా ఇంచార్జ్ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ యం. హరి నారాయణన్ లతో కలసి సర్వేపల్లి నియోజక వర్గంలో పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్., జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గృహ నిర్మాణ సంస్థ, రోడ్లు భవనాలు, విద్య, వైద్యారోగ్య శాఖ, విద్యుత్, జలవనరుల శాఖ, ఎస్సి.,ఎస్టి, బీసీ, మైనారిటీ తదితర శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును శాఖల వారిగా సమీక్షించి, పెండింగ్లో వున్న పనులను, సంక్షేమ పథకాల ను సత్వరం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి రాంబాబు మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును సమీక్షిం చుకొని, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సం పూర్ణంగా అందాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల స్థాయిలో ఆయా జిల్లాల ఇంచార్జ్ మంత్రుల అధ్యక్షతన సమీక్షా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణహించారన్నారు. అందులో బాగంగా జిలా లో తొలి సారిగాసర్వేపల్లి నియోజక వర్గ సమావేశాన్ని నిర్వహించుకుంటూ, ఈ నియోజక వర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రామాల అమలును సమీక్షించుకొని, ఎక్కడైనా పెండింగ్లో వుంటే ఆ పనులు జిల్లా స్థాయిలో పరిష్కారం అయితే జిల్లా స్థాయిలో పరిష్కరించడం, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సి వుంటే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి.ఎఫ్.ఓ చంద్రశేఖర్ రావు, జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్., ఇరిగేషన్, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్ట్స్ ఎస్.ఈ లు అశోక్ కుమార్, రంగవర ప్రసాద్, కృష్ణమోహన్, వెంకట రమణారెడ్డి, హరి నారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, డ్వామా, డి.ఆర్.డి.ఏ, గృహ నిర్మాణ శాఖ పిడి లు వెంకట్రావు, సాంబశివారెడ్డి, నాగరాజు, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, ఐటీడీఏ పిఓ మందా రాణి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాపూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో సోమవారం నుండి టిడిపి మాజీ శాసనసభ్యులు , వెంకట గిరి నియోజవర్గ ఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ జన్మదిన శుభసందర్భంలో కురకొండ్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో అదేశాలతో రాపూరు లోని సచి వా లయం ఎదురుగా అన్న క్యాంటీన్ ప్రారంభం కానుంది. రా పూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 11 గుంటలకు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరు గుతుంది. ప్రారంభోత్స వానికి రాపూ రు మండలంలోని టిడిపి నాయకులు , కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమా నులు, మండల ప్రజలు పాల్గొని కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామని మండల అధ్యక్షులు దందోలు వెంకటే శ్వర్లు రెడ్డి తెలిపారు.

పెంచలకోనను దర్శించుకున్న అడిషనల్ ఎస్పీలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పెనుశీల లక్ష్మి నరసింహా స్వామి ని ఆదివా రం నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పి హిమవ తి, విజయ వాడ విజిలెన్స్ అడిషనల్ ఎస్పి ప్రసన్న కుటుంబ సమేతం గా పెను శిలలక్ష్మీ నరసింహా స్వామిని దర్శించు కు న్నారు. వారిని ఆలయ సహాయ కమిషనరు, కార్య నిర్వా హణా ధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, వేద పండితులు, అర్చకు లు, సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికి శ్రీవారికి ప్రత్యే క పూజలు చేయించి దేవస్థానం తీర్ధప్ర సాదాలు అందించారు.

ఘనంగా పోలేరమ్మ పొంగళ్లు

విశాలాంధ్ర- జలదంకి: గోపన్నపాలెం సర్పంచ్ గందు వెంకా రెడ్డి, జలదంకి మండల వైసిపి రైతు విభాగ అధ్యక్షులు గందు కృష్ణారెడ్డి ల కుటుంబం ఆదివారం గోపన్నపాలెం గ్రామంలో వెలసియున్న పోలేరమ్మ తల్లికి పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఎస్టి కాలనీ వాసులు మంగళ హారతులు, పూలమాలలతో స్వాగతం పలికారు. సర్పంచ్ గందు వెంకారెడ్డి గ్రామంలోని బందు మిత్రులతో పాటు, ఎస్టి ఎస్సి కాలనీల వాసులను పొంగళ్ళకు ఆహ్వానించారు. మండలంలోని వైసిపి నేతలు, పలువురు మిత్రులను ఆహ్వానించారు. గోపన్నపాలెం గ్రామం అందరి రాకతో పండుగ వాతావరణం నెలకొంది.

అందరి చూపు కావ్య కృష్ణారెడ్డి వైపు

విశాలాంధ్ర - కావలి: ప్రస్తుతం కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ప్రజల చూపు ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వైపు మళ్ళింది. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడిన ఆయన ఇటీవల రాజమ హేంద్రవరంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడులో కోటి రూపాయలు విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కు అందజేసి ఒక్కసారిగా రెండు నియోజక వర్గాల్లో చర్చకు దారి తీశారు. ఇప్పటికే కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో ఆయన స్థానం సంపాదించారు. ఎవరు కష్టాల్లో ఉన్నా తన ట్రస్ట్ ద్వారా సహాయాన్ని అందజేస్తూ తానున్నానన్న భరోసా వారికి కల్పిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కి విరాళం ప్రకటించిన వెంటనే వైసీపీ ప్రభుత్వం ఆయన్ను లక్ష్యంగా చేసుకుంది. గనులశాఖ అధికారులను రంగంలోకి దించి, కంకర వ్యాపారంలో ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 142 కోట్ల రూపాయల జరిమానా విధించేందుకు సిద్ధమైంది. ఉన్నత విద్యావంతుడుగా, ఒకప్పటి అద్యాపకుడుగా వాటికి ఆయన బెదిరి పోకుండా న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇక యువగళం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంట కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో నడచి పార్టీ శ్రేణులను ఉత్తేజ పరిచారు. అందరూ తమ తమ నియోజకవర్గాలకే పరిమితమైనా ఆయన మాత్రం కావలి, ఉదయగిరి నియోజకవర్గాలు పూర్తయ్యే వరకు ఆయన వెంటే నిలబడి యువగళానికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా ఆయన విశేషంగా కృషి చేస్తున్నారు. అనేకమంది అభిమానులు, శ్రేయోభిలాషులు ఈ యువగళం కార్యక్రమంలో పాల్గొనేలా చేసి విజయవంతం చేశారు. అంతేకాకుండా వైసిపి శ్రేణులు యువగళం పై చేస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తనదైన శైలిలో తిప్పికొట్టారు. పార్టీలకు అతీతంగా అందరికీ సహాయం అందించాలని తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులను వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి ఈ సారి ఎదో ఒక నియోజకవర్గంలో పోటీ చేసి గెలుపొంది, తమ సేవా కార్యక్రమాల పరిధిని విస్తృతం చేయాలని కావలి, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజల మద్దతుతో లోకేష్ పాదయాత్ర విజయవంతం

- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- ప్రజల సమస్యలు విన్నపాలు అందజేత

విశాలాంధ్ర-లింగస ముద్రం : మండల పరిధి లోని వెంగళా పురం క్యాంపు నుండి 150 వరకు లోకేష్ బా బు యువగళం పాద యాత్ర విజయవం తంగా వలేటివారిపాలెం మండ ల కేంద్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలు అడుగ దుగునా లోకేష్ బాబుకు మద్దతు తెలిపి పాదయాత్రలో ముందుకు సాగారు. మధ్యలో ప్రజలు ఆయా ప్రాంతాల్లో తాము అనుభవిస్తున్న కష్టనష్టాల గురించి లోకేష్ కు వివరించారు . స్పందించి లోకేష్ బాబు ప్రస్తుతం రాష్ట్రం లో రాక్షస పాలన కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు అవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తనకు వివరించిన ప్రతి సమస్య టిడిపి అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాం త్, నెల్లూరుపార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, మండల అధ్యక్షులు వేముల గోపాలరావు, నాయకు లు కడప రంగయ్య, గాలంకే ప్రసాద్ పాల్గొన్నారు.

60 మంది నిరుపేద వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: డి.ఆర్ విశ్వోదయం సేవాసమితి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లోని సంస్థ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు ఆదివారం రూ. 60 వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మున్సిపల్ కమీషనర్ ఇ.కిరణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్ల రామ చంద్రారెడ్డి (డిఆర్) గొప్ప దార్శనికుడు అని, ఆయన ఎంతో ముందు చూపుతో కళాశాలలు స్థాపించినందు వలన ఎందరో పేదలు, బలహీన వర్గాలు వారు ఇక్కడ చదువుకుని దేశ , విదేశాల్లో మంచి ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఈ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో వున్నారని, అదేవిధంగా డి ఆర్ పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి ,విధ్యాధర కుమార్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. మరోక ముఖ్యఅతిథి చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ జవహర్ భారతి పూర్వ విద్యార్థి అయినందుకు చాలా గర్వంగా వుందని, నా వంతుగా ఈవృద్ధులకు మా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, సేవాసమితి చైర్ పరసన్ దొడ్ల ఆదిలక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, అమరావతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

32 వార్డులో జనంకోసం 'జనసేన' ప్రారంభం

విశాలాంధ్ర - కావలి: అధికార పార్టీ చేసే అన్యాయలు, అక్రమాలు, దౌర్జన్యాలు, కావలి లో జరగని అభివృద్ధి కావలి ప్రజలకి చేరేలా "పవన్ రావాలి పాలనా మారాలి" అనే నినాదం తో జనం కోసం జనసేన కార్యక్రమం బెల్లంకొండ మస్తాన్ బాబు ఆధ్వర్యంలో 32వ వార్డులో ఆదివారం ప్రారంభించారు. కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, పట్టణ అధ్యక్షులు సాయి విఠల్ సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 32 వార్డు కార్యకర్తలు, నాయకులు, పవన్ కళ్యాణ్ ఫాన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీబావం తెలిపారు. ప్రజలకు పవన్ విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 32 వార్డు ఇంచార్జి బెల్లంకొండ మస్తాన్, పట్టణ అధ్యక్షులు పోబ్బ సాయి విఠల్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుములశెట్టి సుధీర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ ఆలా శ్రీనాథ్, పట్టణ ఉపాధక్షులు గాదె నాగార్జున, తోట శరన్, రామకృష్ణ, లక్ష్మణ్, ప్రవీణ్, మురళి, నాని, సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

అధికారంలో కొస్తే అన్ని వర్గాల సమస్యలు పరిష్కరిస్తాం: లోకేష్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కందుకూ రు కదం తొక్కింది. రాజుల రాజధాని ఈ స్కందపురి. జనార్దనస్వామి ఆలయం, స్కంధపురి సోమేశ్వర ఆలయం, మాల్యాద్రి నరసింహా స్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి కందుకూరు. ఉలవపాడు మామిడి ప్రపంచం మొత్తం ఫ్యామస్. ఎంతో ఘన చరిత్ర ఉన్న కందుకూరు నేలపై పాదయాత్ర చెయ్యడంనా అదృష్టం. యువగళం.. మనగళం.. ప్రజాబలం.. జనసంద్రం గా మారింది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్.రెండోవదిరెడ్ బటన్.బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, కిలో చిక్కుడు రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడని, జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను.అన్న క్యాంటిన్ కట్,పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్సుమెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్.100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. మహిళల్ని నమ్మించి మోసం చేశాడన్నారు. కందుకూరు లో టిడిపి ని గెలిపిం చండి.. టిడిపి అధికారంలోకి వచ్చి న వెంటనే కందుకూరు ని ప్రకాశం జిల్లాలో కలుపుతా మన్నారు. పొగాకు, మినుము, మిర్చి, శనగ పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం వైసిపి ప్రభుత్వం లో నష్టం అంచనా వేసే దిక్కు కూడా లేదు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే రైతుల్ని ఆదుకుంటాం. రామాయపట్నం పోర్ట్ పూర్తి చేస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.పేపర్ మిల్ పరిశ్రమ ఏర్పాటు చేసి సుబాబుల్, జామాయిల్ రైతులను ఆదుకుంటాం. రాళ్ళపాడు ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. పిల్ల కాలువలు ఏర్పాటు చేసి రెండు పంటలు పండేలా చర్యలు తీసుకుంటాం. కందుకూరు టౌన్ ని మోడల్ టౌన్ గా తీర్చిదిద్దుతాం.మామిడి, సపోటా రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. మార్కెటింగ్ అవకాశంతో పాటు గిట్టుబాటు ధర వచ్చేలా చేస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం.మైనార్టీలకు అవసరమైన షాదీఖానా, ఖబరస్తాన్ ఏర్పాటు కోసం గతంలోనే చర్యలు తీసుకున్నాం. ఈ ప్రభుత్వం వచ్చి ఆ పనులు ఆపే సింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తి చేస్తాం.టిడిపి నాయకులు, కార్యకర్తల పై కేసులు పెట్టి వేధించిన ఎవ్వరినీ వదిలి పెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తామని, కష్ట కాలంలో జెండా మోసిన కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే దివి శివరాం,అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్,నూకసాని బాలాజీ ఐదు మండలాల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలేరమ్మను దర్శించుకున్న ఎంఎల్ఏ సతీమణి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలోని గ్రామదేవత పోలేర మ్మ కు జరుగుతున్న ప్రత్యే క పూజలలో ఆది వారం కావలి శాసన సభ్యు లు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు . నియోజక వర్గంలోని ప్రజలందరూ పాడి పంటలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కావలి ఏఎంసీ చైర్మన్ సనిబోయిన సుధాకర్, బోగోలు ఎంపీపీ మేకల సుజాత, జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన , మాజీ ఎంపీపీ పద్రిసులో చనమ్మ, మండలకన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, తుమ్మల రమణ య్య, తూపిలి పెంచలయ్య, పాశం రవీంద్రబాబు, మేకల శ్రీనివాసులు, గందూరి శ్రీనివాసులు, కర్తం సురేంద్ర రెడ్డి వున్నారు.

పురందేశ్వరిని కలిసిన ఆర్కాట్ కుమార్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన దగ్గుబాటి పురందేశ్వరిని, విశ్వకర్మ కౌసల్య యోజన సెల్ నెల్లూరు జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్, ఆదివారం విజయవాడలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె ఆదేశాలకు అనుగుణంగా తాము నడుచుకుంటామని తెలిపారు. జిల్లాలో తమ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తమ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, విధి విధానాల అనుగుణంగా, నాయకుల ఆదేశాలకు అనుగుణంగా తాము నడుచుకుంటామని తెలిపారు.

పవన్ కళ్యాణ్ అంజూ యాదవ్ జోలికొస్తే చూస్తూ ఊరుకోం..

- బీసీలు అంటే పవన్ కళ్యాణ్ కు అలుసా.
- బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాష్ యాదవ్

విశాలాంధ్ర - నెల్లూరు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిసి మహిళా సిఐ అంజు యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇది మంచి పద్దతి కాదని బీసీల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాష్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించాల్సింది పోయి పవన్ కళ్యాణ్ తన విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి ఇటీవల మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు అంజూ యాదవ్ ఓ బాధ్యత కలిగిన పోలీసు అధికారిగా చట్టం పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు అన్నారు కానీ పవన్ కళ్యాణ్ తన స్థాయిని మరిచిపోయి మహిళను కించపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి కూడా పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇది పునరావత్తమైతే పవన్ కళ్యాణ్ కాళహస్తిలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు

టిటిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇందుకూరు పేట మండలం, పల్లిపాడులో గల ప్రభుత్వ డైట్ ఆవరణలో 1992-93 విద్యా సంవత్స రంలో టిటిసి చదివిన పూర్వ విద్యార్థుల (అలుమ్ని) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత ఆహ్లాద కరంగా జరిగినట్లు కార్యక్రమ నిర్వాహకులు గుండాల నరేంద్ర బాబు, కృష్ణయ్య, సుబ్బారావు తదితరులు తెలిపారు. ఈ వేడుకకు అవకాశం కల్పించిన ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రీ-యూనియన్ వేడుకకు అప్పట్లో శిక్షణ పొందిన సుమారు 100 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. ముందు దివంగతులైన అధ్యా పకులు, విద్యార్థుల చిత్రపటాలకు పూల దండ లు వేసి నివాళులర్పించారు. అనంతరం పూర్వ విద్యా ర్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. తర్వాత పూర్వ ఉపన్యాసకులను పుష్ప మాలలు, దుశ్శా లువలు, పండ్లు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు మల్లి కార్జున, శివప్రసాద్, నారాయణ,పూర్వ అధ్యా ప కులు శ్రీనివాసరావు, పియల్.రావు, జ్ఞనోత్తమ్, జిలానీబాషా, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, సరోజిని, నర్సింహారెడ్డి, పూర్వపు ప్రిన్సిపాల్ కుమారుడు పి.శ్రీధర్‌బాబు, ప్రస్తుతడైట్ ఉపన్యాసకులు డి. నర్సింగ రావు, కె.విజయచంద్ర పాల్గొన్నారు.

పాలకీర్తి రవిగిరిజన పల్లెబాట

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో వైసిపి జిల్లా గిరిజన శాఖ అధ్యక్షుడు పాలకీర్తి రవి 25 రోజులు పాటు గిరిజన పల్లెబాట కార్యక్రమాన్ని నిర్విరామంగా చేపట్ట నున్నారు. ఈనెల 25వ తేదీ ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం పోస్టర్ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం సాయంత్రం తన నివాసంలో ఆవిష్కరించారు. పాల కీర్తి రవి మాట్లా డుతూ 26 డివిజన్లు, 18 పంచాయతీల్లో ఈ పల్లెబాట కార్యక్రమం సాగుతుందని తెలి పారు. అక్కడ స్థానిక సమస్యలతో పాటు గిరిజనులకు ఓటరు,ఆధార్, రేషను కార్డులు కల్పించడంతో పాటు చదువు మానేసిన పిల్ల లను మళ్లీ బడికి పంపడం ఇందు లో లక్ష్యంగా నిర్ణయిం చుకున్నామని తెలిపారు. ఈనెల 25వ తేదీ ప్రారంభమయ్యే ఈ కార్యక్ర మం వచ్చే నెల 19 వరకు సాగు తుందని చెప్పారు. ఈ కార్యక్ర మానికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తన ఆశీస్సు లను అంద జేశారని సంతోషాన్ని వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, వైసిపి ఎస్టీ సెల్ సభ్యులు మొలింగి పోలు, గున్నము రాహు ల్, బాలాజీ, కిరణ్, దయాకర్, మహేష్, రాము, కిషన్, వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, వైసీపీ నేతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత - మంత్రి అంబటి రాంబాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అన్ని వర్గాలతో పాటు కాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త నిస్తోందని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాపుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయ సమీపంలో రూ. 6.15 కోట్ల తో నూతనంగా నిర్మించిన కాపు భవన్ ను రాష్ట్ర జలవన రుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సంఖ్య గల కాపులకు కూడా కాపు నేస్తం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని, రాజకీయ పదవుల్లోనూ కాపు లకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, కాపుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్న ముఖ్య మంత్రికి అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వం శంకుస్థాపన చేసిన కాపు భవనానికి తమ ప్రభుత్వం నిధులు కేటా యించి ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద సామాజిక వర్గం కాపు సామాజిక వర్గమని, దక్షిణ భారతదేశంలో కాపు సామాజిక వర్గం బాగా విస్తరించిందని, ఈ సామాజిక వర్గం సంక్షేమానికి కూడా ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కాపులు అంటే దేశ సంరక్షణకు కాపు కాసేవారని, వివాదాలకు దూరంగా ఉంటారని, పరి పాలన, వ్యాపారం, వ్యవసాయం రంగాల్లో రాణిస్తూ, సమాజంలో ఏకతాటిపై ఉంటూ అందరినీ కలుపుకొని ముందుకెళతారన్నారు. కాపులందరూ ఐకమత్యంగా నెల్లూరు జిల్లాలో కాపు భవన్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. కాపు భవనం మరింత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు అవసరమైతే మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. జిల్లాలో బీసీ భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ కాపు భవన్ లో భోజనశాల ఏర్పాటుకు రూ. 50 లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లా కాపుల చిరకాల కోరిక కాపు భవన్ ను ప్రారంభించడం సంతోషం గా ఉందన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎంతో మంది సాయం చేశారని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా, అన్ని సామాజిక వర్గాలకు తలమానికంగా కాపులు ఉండడం, వారి ఐక్యతకు నిదర్శన మన్నారు. జిల్లాలో బీసీ భవన్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాపు భవనం ఏర్పాటుకు ప్రభుత్వం ఉదారంగా మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని అందమైన భవనాన్ని నిర్మించు కోవడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి నారాయణ ఈ భవన నిర్మాణానికి రూ. కోటి రూపాయలు విరాళంగా ఇచ్చారని, వారిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆదాల చెప్పారు. భవిష్యత్తులో ఈ భవనం అందరికీ ఉపయోగపడేలా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. తొలుత కాపు భవన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు స్థానిక నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాపు భవన్ ప్రారం భోత్సవ శిలా ఫలకాన్ని మంత్రులు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఎం హరినారాయణన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిబాబు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, సన్నపురెడ్డి పెంచల రెడ్డి, కార్పొరేటర్ విజయలక్ష్మి, జిల్లా కాపు సంఘ నాయకులు పిండి సురేష్, సిరిశ్రీనివాస్, భూపతి విజయ,రాఘవ, ఆహ్వాన కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు ఎప్పుడూ సహాయ సహకారాలు: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పోలీస్ శాఖకు ఎప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం తెలిపారు. నెల్లూరు పోలీస్ పేరెడ్ గ్రౌండ్ లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో పది నుంచి 12 వేల రూపాయల వరకు విలువ చేసే వీటిని, 30 మంది ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్లను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తన సొంత నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎర్రటి ఎండలో రోజంతా విధులు నిర్వహించడం చాలా కష్టమైన విషయమని పేర్కొన్నారు. తన స్నేహితుడి ద్వారా వీటిని తెప్పించానని, వీటిని వాడిన తర్వాత బాగోగులు తెలుసుకొని మిగతా వారికి కూడా అందజేస్తామనిచెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగా రెడ్డి, వైసిపి నేతలు, ఏఎస్పీ, డిఎస్పీలు, కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

SBFC | SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ సం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్ గుర్తింపుసంఖ్య: యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 25 జులై, 2023 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.
వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎకౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎకౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.16-2-230, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, క్రైజెన్ హైట్స్, గాంధీనగర్, పొగతోట, నెల్లూరు - 524001.
నెల్లూరు: AP00029017,AP00178438,AP00181677,AP00209671,AP00277436,AP00350910,AP00407637,AP00430976,AP00431954,AP00446924,AP00516205, AP00520404

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు&ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హక్కు కలిగియున్నది.

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు నిషేధించాలి

-యాప్ లపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి -ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆన్ లైన్ మోసాల ను కారణమవు తున్న, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రభుత్వం నిషేధించాలని, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్. మున్నా డిమాండ్ చేశారు. స్థానిక 54వ డివిజన్ లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లతో మోసపో తున్నారని తెలిపారు. అత్యధిక శాతం ప్రజలు స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని, ఫోన్లలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. లేని పక్షంలో తీవ్ర స్థాయిలో మోసాలకు లోనయ్యే ప్రమా దం ఉందని హెచ్చ రించారు. ఆన్లైన్ యాప్ లో జరిగే నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగా హన సదస్సు నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని కో రా రు. ఆన్లైన్ యాప్ ల ద్వారా ప్రజల్ని ఇబ్బంది పెట్టే ముఠాని అధికారులు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైనులో మోస పోయిన ప్రజలను ఆదుకు నేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు గౌస్, బాదుల్లా, సర్దార్ సబ్ భాషా రియాజ్, తదితరుల పాల్గొన్నారు.

రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం రిటైల్ విక్రయ కేంద్రాలు ఏర్పాటు: జేసీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగ రం లోని నవాబుపేట రైతు బజార్లో ఏర్పాటు చేసిన రిటైల్ అవుట్లెట్ ను జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ ఆదివారం ఉదయం ప్రారంభించా రు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీతో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించేలా.. రైతు బజార్ లలో ప్రత్యేక రిటైల్ కౌంటర్‌లు ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. నెల్లూరులోని నవాబు పేట, ఫత్తేఖాన్ పేట రైతు బజార్లలో, కావలి, కందుకూరులో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామని, మరో 6 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల అవసరాలను బట్టి సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. సబ్సిడీ రిటైల్ కౌంటర్ ల ద్వారా బహిరంగ మార్కెట్ కంటే తక్కువగా రూ. 48 కే నాణ్యమైన బియ్యం, రూ. 137 కే నాణ్యమైన కందిపప్పు అందజేస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కండలేరు జలాశయం ముంపు బాధితులకు ఉద్యోగాలు కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కండలేరు జలాశయం ముంపు బాధితులకు ఉద్యోగ సదుపాయాలు కల్పిం చాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలిసి ఆయనను కోరారు. గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రస్తుతం రాష్ట్ర సచి వాలయంలో వారి జాబితా పెండింగ్ లో ఉందని వారికి అను కూలంగా నిర్ణయాలు చేయాలని మంత్రిని రమేష్ కోరారు. సోమశిల జలాశయం వరదల సమయంలో దెబ్బతిన్న ఆ పనులు నిధుల కొరతతో నిలిచిపోయి ఉన్నాయని, వాటిని ప్రారంభించాలని కోరారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులు పూర్తిగా నిలిచిపోయి ఉన్నాయని, ఆ పనులు ప్రారంభించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నూరుబాషా వారికీ షాదీ తోఫా త్ ముస్లిం లతో పాటు లక్ష రూపాయలను అందచేసే జీవోను జారీ చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలు పు తున్నామని జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ , ముఖ్యమంత్రికి నూరుబాషాలు చట్ట సభలలో ప్రాతినిధ్యం విధం గా ప్రత్యేక రిజర్వే షన్ చెయ్యాలని కోరుతున్నామన్నారు.

రేషన్ షాపుల వద్ద బారులు తీరిన ప్రజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు పట్టణం లోని 31 వ రేషన్ షాపులో జనాలు బారు లు తీరారు. ఈ షాపు కు సంబంధించిన ఇం టిం టికి సరాఫరా చేయా ల్సిన రేషన్ బియ్యం వాహనం ఒకట వ తేదీ నుండి రానందున గత రెండు రోజుల నుండి బియ్యం మాత్రమే ఇసు న్నారు. 15 వతేది చివరి రోజు కావడంతో రేషన్ షాపు ఎప్పుడు మూస్తారో.. ఎప్పుడు తెరుస్తారో తెలియక జనాలు అల్లాడుతున్నారు. రెండు రోజులు ఇచ్చి మూడో రోజు షాపు తీయక ఆన్‌లైను క్లోజ్ అయిందని చెప్తారన్నారు. బియ్యం తీసుకోని వారి సరుకులు ఎక్కడికి పోతుందో, ఎమైపోతున్నాయో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 16 వతేది ఉదయం 8 గంటలకు రేషన్ షా ప్ వద్ద జనం బారులు తీరారు.

యువగళంకు భారీగా తరలిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామం నుండి మాలకొండ మాజీ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు చెరువు పల్లి చినమాల్యాద్రి ఆధ్వర్యంలో యువగళం సాహస పాదయాత్రికులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర వలేటివారిపాలెం మండలంలో ప్రవేశిస్తున్న సందర్భంగా యువగళం పాదయాత్ర కు సంఘీ భావంగా చుండి టిడిపి నాయకులు చెరువుపల్లి సాంబయ్య, చెరువుపల్లి అనిల్ (బన్నీ), ముతకని వెంకట్రావు, ముతకని రవణయ్య,ముతకని తిరుపతయ్య, ముతకని బ్రహ్మయ్య, గువ్వల నరసింహారావు, చెరువుపల్లి పెదమా ల్యాద్రి, చెరువుపల్లి హనుమంతురావు, ముతకని రమేష్,చుండి మాల్యాద్రి,ఇరుపని లక్ష్మయ్య, తిరుమలశెట్టి మాలకొండయ్య, నల్ల బోతుల అంజిబాబు, బోడా అంజిబాబు, కామినేని మల్లికార్జున, తిరుమలశెట్టి అనిల్, టిడిపి కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

తుమ్మల దొడ్డి ప్రజల ఇబ్బందులపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని తుమ్మల దొడ్డి వర్షపు నీరు వీధుల్లోని మురికి నీరు కూడా కాలువ నుంచినీరు పోయే ఏర్పాటు పాత కాలం నుండి వీధుల్లో పడిన వర్షపు నీరు, మురికి నీరు, ఆ కాలువ రెండు ఎండ్ల బండ్లు పోయే వెడ ల్పు వుండేది ఆ కాలువను ఆక్రమించి దుకాణాలు నిర్మించడం తో కాలువ పూర్తి గా మూసుకొని పోవడం తుమ్మల దొడ్డి లో 200 కుటుంబాలు జీవ నం సాగి స్తున్నారు. చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు వర్షా కాలం వచ్చిందంటే తుమ్మలదొడ్లో మురికి నీరు చేరి చుట్టుపక్కల ప్రాంతా ల్లో నివసించే వాళ్ళు చాలా ఇబ్బం దులకు గురి అవు తున్నారు నీళ్లు నిలువ ఉండటం వల్ల చుట్టు పక్కల ప్రజలు చాలా అనారోగ్యాలకు గురవు తున్నారు ఈ విషయం పై ఉన్నతాధికారులకు, రాజకీయనాయకులకు తెలియజేసినా పట్టిం చుకునే వారు లేదు. స్థానికులైన రాపూరు మండల ఆర్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నూరేనబి ఇప్పటికీ పోరాడు తున్నారు. ఈ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసి ప్రజలకు ఆరోగ్యాన్ని చేకూ ర్చటానికి రాపూరు మండలం లోని నాయకులు ఒకఉద్యమం చేసి తద్వారా ఈ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చే పార్టీగా గుర్తింపు పొందుతుందని ప్రజల సమస్యలపై పోరాడినప్పుడే ఒక పార్టీకి మంచి గుర్తింపు వస్తుందని, ఒక పార్టీ ఎదగాలంటే అది ప్రజల మనో భావాలను ఆకట్టుకోవాలని, రాపూరు పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. మం చినీటి వసతి లేదని, రోడ్డు వ్యవస్థలు లేవని, ప్రజల సమ స్యలపై మీరు పోరాడితే ఆ ప్రజ లు మీకు అండగా ఉంటారని, ఇది గ్రహించి పోరాటం చేస్తే తప్ప గుర్తింపురాదని, నిత్యం ప్రజల మధ్య ప్రజల సమస్యలపై పోరాడే వాళ్లే నాయకులుగా గుర్తింపు పొందుతారు. ఈ సత్యాన్ని గ్రహించి ఇకనైనా రాపూరు మండలంలోని నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారని రాపూరు స్థానికులు ఆశి స్తున్నారు.

విద్య ద్వారానే ఉన్నత స్థానం

టొబాకో బోర్డు కార్యదర్శి శ్రీధర్ బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్య ద్వారానే అట్టడుగు వర్గాల వారు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని టొబాకో బోర్డు కార్యదర్శి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో గౌడ సేవా సమితి ట్రస్ట్ కార్య నిర్వాహణ అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితాలు మారుతాయన్నారు. గౌడ విద్యార్థులందరూ కష్టపడి చదివితే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని ఆకాంక్షించారు. గత 11 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కల్లుగీత కార్మికుల బిడ్డల కోసం గౌడ సేవా సమితిని స్థాపించి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న కోసూరు గోవిందయ్య సేవలను ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివప్రసాద్ మాట్లాడుతూ గౌడ విద్యార్థులు ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటూ పోటీ పరీక్షల్లో తమ సత్తా చాటాలన్నారు. కోసూరు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి కోసూరు గోవిందయ్య ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తా నన్నారు. జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎప్పుడు ఏ సహాయం కావలసి ఉన్న గౌడ సేవా సమితి ట్రస్ట్ అండగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గౌడ సేవా సమితి ట్రస్ట్ నేతలు నడవిడి ముత్యం గౌడ్, ఆలపాక శ్రీనివాసులు గౌడ్, తాతా రమణయ్య గౌడ్, ఉప్పాల రామకృష్ణయ్య, తాత సుబ్బారావు, దద్దోలు రామచంద్రయ్య పాల్గొన్నారు.

రామాలగుంట బాట రైతన్నల గోడు ఎవరికి పట్టదా?

విశాలాంధ్ర- జలదంకి: 'జలదంకి పంచాయతీ పరిధిలోని రామాలగుంట బాట రైతన్నలు బాట కోసం పడుతున్న బాధలు ఎవరికి పట్టవా ?'అంటూ గ్రామ ప్రజలు అంటున్నారు. సంవత్సరం నుంచి జిల్లా అధికారులకు,మండల అధికారులకు, స్థానిక పంచాయతీ పాలకులకు, ప్రజా ప్రతినిధులకు రామాలగుంట బాటను అభివృద్ధి చేయాలంటూ తెలియజేస్తూ అర్జీలు అందజేసినా కూడా ఇప్పటికీ పట్టించుకోలేదని అంటున్నారు. పోయిన సంవత్సరం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కుఅర్జీ అందజేస్తే జలదంకి ఎంపీడీవోకు సమస్య పరిష్కారం చేయాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై రైతన్నలు తిప్పారెడ్డి ఇందిరమ్మ దృష్టికి, వైస్ సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి దృష్టికి, వైసీపీ నేతలు ఇస్కా మదన్మోహన్ రెడ్డి ,సురే శేషారెడ్డి, కోర్సపాటి రామిరెడ్డిల దృష్టికి తీసుకొచ్చారు. అయితే పంచాయతీ తీర్మానం కావాలంటే తమ వద్ద అంతమంది వార్డు మెంబర్ లేరంటూ తిప్పారెడ్డి ఇందిరమ్మ, వార్డు మెంబర్ల చేత సంతకాలు పెట్టిస్తాం పనులు రైతన్నలే చేసుకోవాలంటూ వచ్చిన బిల్లులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటూ వైస్ సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి, అవసరమైతే తాము రెండు లక్షలు నగదు ఇస్తాం పనులు చేపించుకోండి అంటూ ఇస్కా మదన్మోహన్ రెడ్డి శేషారెడ్డి ,రామిరెడ్డిలు రైతన్నలకు చెబుతున్నారు. అంతా వైసిపి నేతలే అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతన్నలు ఏమి చేయాలో దిక్కుతోచక మిన్నకుండి పోయారు. వర్షాలు మొదలు అవుతుండడంతో ఈ బాటలో వెళ్లి పొలాల్లో వ్యవసాయ పనులు ఎలా చేసుకోవాలో అర్థం కాక రైతన్నలు తలలు పట్టు కుంటున్నారు. ఎరువుల బస్తాలు వేసుకొని పొలాల్లోకి వెళ్లాలంటే ఈ బాటలో ఆటోలు పోయే పరిస్థితులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ నుంచి మార్చి వరకు ప్రతి రోజు పొలాలకు వెళ్లాల్సి వస్తుందని, రామాల గుంట బాటలో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లని పరిస్థితి దాపురించిందని రాజకీయాలు పక్కన పెట్టి తమ బాధను అర్థం చేసుకొని బాటను అభివృద్ధి చేయాలంటూ రైతన్నలు వేడుకుంటున్నారు.

నారా లోకేష్‌తో కోటంరెడ్డి సోదరుల భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాపురంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో శనివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వేదగిరి నరసింహస్వామి ప్రసాదాలు అందజేశారు. నెల్లూరు రూరల్ కు సంబంధించి పలు అంశాలను చర్చించారు.

గిరిజనులకు వివాహ విందు

విశాలాంధ్ర-రాపూరు:సంఘ సేవకులు, మాజీ సీనియర్ జర్న లిస్టు, చైతన్య కలం ఎడిటర్, ప్రస్తు తం 1998 డీఎస్సీ ఎం.టి. ఎస్.ఉపాధ్యాయులు షేక్ మ న్నూరు గౌస్ మొహిద్దిన్, రేష్మ దంపతుల కుమార్తెల వివాహ మహోత్సవం వరుసగా ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ, జూలై 2 వ తేదీన నెల్లూ రు నగరంలోని అచ్యుత సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ ఎన్ కన్వెన్షన్ లో అత్యంత వైభవంగా జరిగా యి. ఏప్రిల్ నెల 30వ తేదీ షేక్ మన్నూరు కరిష్మా (సాఫ్ట్వేర్ ఇంజనీర్, తాంబరం, చెన్నై) షేక్ అఫ్రిది(సాఫ్ట్వేర్ ఇంజనీర్ కోయంబత్తూర్ చెన్నై) ల వివాహం వైభవంగా జరిగింది. జూలై రెండవ తేదీన డాక్టర్ షేక్ మన్నూరు సీమ (ఫిజి యోథెరపిస్ట్, మెడికవర్ హాస్పి టల్ నెల్లూరు) సయ్యద్ ఆశిష్ (ఎమ్మెస్ కెనడ)ల వివాహం జరిగింది. ఈ సందర్భాలను పురస్కరించు కొని ఆదివారం మండల కేంద్రమైన రాపూరు పట్టణం లోని సాయి గిరిజన కాలనీలో సుమారు 120 మంది చల్లయాదాదులకు మధ్యాహ్నం విందు భోజనాన్ని ఏర్పా టు చేశారు. చల్ల యానాదులతో కలిసి గౌస్ మొహిద్ది న్ సహ పంక్తి భోజనంలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా పరిధిలోని అన్ని లే అవుట్లలోని జగనన్న కాలనీల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తో కలిసి ఏ.పి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ లే అవుట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించేందుకు అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్స్ , సంబంధిత అధికారులను ఆదేశిం చారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంతో ఫినిషింగ్ పనులను పూర్తి చేసి గృహాలను లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. లోన్ తీసుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ లు అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం లోని జగనన్న కాలనీ లే అవుట్ నిర్మాణ పనుల ప్రగతిని వారు అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యుత్తు, వీధి దీపాలు, సి.సి కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కావలి, కందుకూరు, ఆత్మకూరు, బుచ్చి హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈలు, కాంట్రాక్టర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాపు భవన్ వద్ద జనసేన నినాదాలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నూతన కాపు భవన్ ప్రారంభోత్సవ సందర్భంగా, ఆదివారం భవన్ వద్ద జనసేన పార్టీ కార్యకర్తలు 'జై పవన్, జై పవన్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ తాను భవన్ ప్రారంభోత్సవానికి వెళ్లగా, అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు తనను చూసి నినాదాలతో హోరెత్తించారని తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత కాపు భవన్ ప్రారంభించారని విమర్శించారు. తాను భవన్ ప్రారంభోత్సవానికి వెళ్లి పరిశీలించగా ప్రముఖ కాపు నాయకుల చిత్రపటాలు కనపడకపోవడం హేయమైన చర్యఅని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ గతంలో సుమారు కోటి రూపాయలు విరాళం భవన్ కు ఇచ్చారని తెలిపారు. శిలాఫలకంలో ఆయన పేరు గాని ప్రముఖుల కాపుల లేవని విమర్శించారు. కాపు నాయకులు నాయకత్వం ఎవరికి ఇచ్చినా, సీట్లు ఎవరికి ఇచ్చినా పేద బలహీన వర్గాలందరిని కలుపుకొని, జనసేన పార్టీ హాలో పేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ స్థిత ప్రజ్ఞతతో యాత్రను పవన్ కళ్యాణ్ కొనసాగుతూ ప్రజాదరణ పొందుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

క్యాచ్ ఆఫ్ లా రూల్ ను రద్దు చేసి పదోన్నతులలో రిజర్వేషన్‌లు పునరుద్ధరించాలి: బిటిఎ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బిటిఏ ఆధ్వర్యంలో స్థానిక ఎంసియుపిఎస్ దర్గామిట్ట, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టేటి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న కాన్ సీక్వెన్షియల్ ప్రమోషన్ సీనియారిటీని 2021 లో 85 రాజ్యాంగ సవరణ ద్వారా జీవో నెంబర్ 26, సీసీఏ రూల్ 33 (ఏ) , సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అమలు చేస్తున్నా ఇవేమీ పట్టించుకోకుండా ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రిజర్వేషన్ల సమీక్షకై మిడ్ లెవెల్ ఆఫీసర్స్ (ఎం ఎల్ ఓ) కమిటీ వేసి ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును పరిగణలోకి తీసుకొని క్యాచ్ ఆఫ్ రూల్ ద్వారా ఇనిషియల్ క్యాడర్ సీనియారిటీ ని ప్రమోషన్ కి పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించడం చట్ట వ్యతిరేకం. క్యాచ్ ఆఫ్ రూల్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన దిగుతారని తెలియజేస్తున్నాం. పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యస్.నాగేంద్ర కుమార్ బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయడం దారుణం అని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్‌ల రాష్ట్ర అధ్యక్షులు ఈదూరు విజయకుమార్ మాట్లాడుతూ ప్రమోషన్ లో రిజర్వేషన్ల పరిరక్షణకై ఈ నెల 23 ఆదివారం విజయవాడలో జరిగే బ్రహ్మాండమైన ర్యాలీని నెల్లూరు లోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘు రామయ్య మాట్లాడుతూ ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన 30 రకాల స్కీములను ఎత్తివేసిందని, ఎస్సీ ఎస్టీల మీద దాడులు పెరిగిపోయాయని, ఎస్సీ ఎస్టీల భూములు ప్రభుత్వం లాక్కొని ఎస్సీ ఎస్టీల ఆర్థిక మూలాలు దెబ్బతీసిందని, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ప్రజలు అందరూ కలిసి సమైక్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. బిటిఏవ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ ఎస్టీల హక్కులు తీసివేయడం ఎవరివల్ల కాదని, ఎస్సీ ఎస్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండి మన హక్కుల్ని నిరంతరం పరిరక్షించుకోవాలని కోరారు. ఎల్ఐసి ఎంప్లాయి అసోసియేషన్ జిల్లా నాయకులు యం. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను కాపాడుకోవాలసిన బాధ్యత బహుజనులపై ఉందని, నేటి యువకులకు ఉద్యోగ కల్పనలో మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి గురుకుల పాఠశాల కన్వీనర్ కొండలరావు ,ఆర్‌యుపిపి జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.శ్రీనివాసులు , ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు జి.రాజ మనోహర్ , గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ జి.సుబ్రహ్మ ణ్యం , డాక్టర్ పి.రామకృష్ణ , గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు వై.సుధాకర్, బిటిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ , రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.ఆదినారాయణ , మాన ప్రసాద్ జి.శ్రీనివాసులు, ఊట్ల రఘు, రాజశేఖర్, మస్తాన్, రవి ప్రసాద్, వి.మాధవ, జె.శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు, యు.సుబ్బారావు, వెంకట సిద్దార్థ్, శ్రీను బౌద్ద్, ఎ.హరి, దేవరాజ్, నజీబ్, నోసిన శ్రీను పాల్గొని విజయవంతం చేశారు.

భవన నిర్మాణ కార్మికుల సర్వ సభ్యసమావేశం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావు పేట లోని సిపిఎం కార్యా లయంలో ఆదివా రం సిఐటీయూ ఆధ్వర్యంలోభవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సిఐటీయూ ఉపాధ్యక్షురాలు ఎస్‌కే రెహ నాబేగం, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.కె చాంద్ బాషా, కావలి సిఐటియు నాయకుడు పెంచలయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు తక్షణం అమలు చేయా లని తాపీ కార్మికుల కూలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు తుమ్మల వెంకయ్య, సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, బాదుల్లా, పెంచలయ్య రామయ్య పాల్గొన్నారు.

ఏఎస్ పేటలో ఉచిత మెగా జిల్లా స్థాయి కంటి వైద్య శిబిరం ప్రారంభం

- మెట్ట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట :మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం లోని ప్రజలకు పుట్టిన గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో అనుమసముద్రంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని నార్త్ అమెరికాలో ప్రముఖ డాక్టర్ గా పనిచేస్తున్న గోసల రాఘవరెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని ఏఎస్పేట మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న అనుమసముద్రం సచివాలయం ఆవరణలో ఎన్నారై, కొండమీద కొండూరు గ్రామ నివాసి డాక్టర్ గోసల రాఘవరెడ్డి, డాక్టర్ గీతాంజలి దంపతుల ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయం చెన్నై వారి సహకారంతో ఉచిత మెగా జిల్లాస్థాయి కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు అనువసముద్రం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనువసముద్రం కు చెందిన మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు పులి మీ వెంకట రమేష్ రెడ్డి పర్యవేక్షణలో కంటి వైద్య శిబిరం అనుమసముద్రంలో ప్రారంభించా మని తెలిపారు. తమ గ్రామంలో జిల్లా స్థాయిలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి క్యాంపులు మళ్ళీ మళ్ళీ చేయాలని మాజీ సర్పంచ్ జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తెలిపారు. కంటి చూపు లేక బాధపడుతున్న ఎంతోమందికి తమ గ్రామంలో కంటి వై ద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని సర్పంచ్ హజరత్ అమ్మ తెలిపారు. శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఇప్పటివరకు 106 ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించామని 16వేల మంది కి కంటి ఆపరేషన్లు చేశామని శంకర్ నేత్రాలయం మొబైల్ క్యాంపు నిర్వహకులు అరుల్ కుమార్ తెలిపారు. మొదటి రోజు 500 మందికి పైగా కంటి పరీక్షల కోసం భారీగా తరలిరావడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా కంటి ఆపరేషన్లు చేసి ఇంటికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అహ్మద్, మైనార్టీ నాయకులు శౌకత్ అలీ, శ్రీనివాసరెడ్డి, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 24వ డివిజన్లో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు, పాలకులు ఆ ప్రాంతం పై దృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పించాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఇందిరమ్మ కాలనీలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ లో సుమారు 3వేల పైచిలుకు కుటుంబాలు జీవనం సాగి స్తున్నాయన్నారు. అక్కడ కనీసం వీధి లైట్లు , సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో డ్రైనేజీ నీరు పోయే దారి లేక రోడ్లమీదకు వదిలేస్తున్నారన్నారు. దీంతో దోమలు విజృంభించడంతో ప్రజలు రోగాల బారిన పడుతు న్నారన్నారు. ప్రజా ప్రతినిధులు సమయంలో మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారే తప్ప తమను పట్టించు కోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. త్వరలోనే జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, వెంటనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ ఆలియా, డివిజన్ ఇంచార్జ్ సౌమ్య, నాయకులు రేవంత్, సాయి,ప్రవీణ్, కిషోర్, మంజులమ్మ, పాల్గొన్నారు.

రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాలు నిషేధించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మద్యం,మత్తు పదార్థాలు నిషేధించాలని, మహిళలపై జరుగుచున్న హింసను అరికట్టాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నగరంలోని 53వ డివిజన్ వెంకటేశ్వరపురం సెంటర్లో ఘనంగా ప్రారంభమైన మహిళా పోరు యాత్ర, పాదయాత్రను ప్రముఖ మహిళా లాయర్ జక్కా శేషమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం మత్తు పదార్థాల ద్వారా జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. మద్యాన్ని మత్తుపదార్థాలను అరికట్టాల్సిన ప్రభుత్వం మహిళల జీవితాలను నాశనం అవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఐద్వా పోరుయాత్ర ప్రభుత్వాన్ని మేలు కొల్పాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి మాట్లాడుతూ జిల్లాలో పోరు యాత్ర మద్యం, మత్తు పదార్థాలని నిషేధించాలని ప్రధాన అజెండాగా జిల్లా వ్యాప్తంగా ఈ యాత్ర సాగుతుందన్నారు. మ హి ళలను చైతన్య వంతం చేయడం ఈ పోరు యాత్ర ప్రధాన ఉద్దేశం ఉన్నారు. మొదటి రోజు శెట్టి గుంట రోడ్డు, బొల్లినేని సెంట ర్, విఎంఆర్ నగర్, పూలే విగ్రహం ముత్తుకూరు గేట్ సెంటర్, టిపి గూడూరు, భగత్ సింగ్ కాలనీ, జనార్దన్ రెడ్డి కాలనీలో పోరు యాత్ర కొనసాగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ మున్వర్ సుల్తానా, షేక్ శంషాద్ బేగం, కత్తి పద్మ, ఎం ప్రమీల, సుబ్బమ్మ ప్రజా నాట్య మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఓటమి భయం తోనే జనసేన అధినేత నిరాధార ఆరోపణలు

- జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు కొప్పోలు

విశాలాంధ్ర-మర్రిపాడు:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని వాలంటరీ వ్యవస్థపై డేటా చోరీ గురించి చేసిన నిరాధార ఆరోపణలపై వైసీపీ నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు కొప్పోలు వెంకటేశ్వర్లు ఖండించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిరాధార ఆరోపణలు మానుకోవాన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పనిచేస్తున్న గ్రామస్థాయి వాలంటరీ వ్యవస్థను చూసి పవన్ కళ్యాణ్ పచ్చ పార్టీ నాయకులు భయపడుతున్నారన్నారు. వాలంటీర్ల ద్వారా ఉమెన్ ట్రాకింగ్ జరుగుతోందని నిరాధార ఆరోపణలు చేస్తూ ఇప్పుడు డేటా చోరీకి గురవుతుందని చెప్పటం వెనుక ప్రధాన ఉద్దేశం క్షేత్రస్థాయిలోని ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం కోసం వైసీపీ సమర్థవంతంగా పనిచేయటమే అని, ఓటమి భయం పట్టుకున్న పవన్ కళ్యాణ్ తన రాజకీయ యజమాని చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్క్రిప్ట్ నే పవన్ కళ్యాణ్ చదివి వినిపిస్తున్నాడన్నారు. 2014 నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మూడు కోట్ల 40 లక్షల ఓటర్ల డేటాను సేవా మిత్రా యాప్ ద్వారా చోరీ చేసినప్పుడు ఈ పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నిం చారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన డేటా చోరి గురించి వరల్డ్ ఎకనామిక్ ఫారం గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ 2019లో డేటాబేస్ నుండి ఆధార్ ఇతర డేటా దొంగిలించారని తెలియచేసినప్పటికీ, అప్పటి టిడిపి ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్నారు. ఈ పవన్ కళ్యాణ్ వీటిపై ఎందుకు స్పందించరు? అని ప్రశ్నించారు. నిజంగా పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా 30 వేల మంది ఆడపడుచులు తప్పిపోయిన విషయం నిజమే అయితే ఒక్క పోలీస్ స్టేషన్లో కూడా అటువంటి రికార్డు నమోదు ఎందుకు కాలేదు? పవన్ కళ్యాణ్ తన ఆరోపణ లపై ఆధారాలు ఉంటే బయట పెట్టాలి.. లేకపోతే ముఖ్య మంత్రికి, వ్యవస్థలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమెన్ ట్రాకింగ్ గురించి కేంద్ర ప్రభుత్వ నిఘువర్గాలు తనకు తెలియజేశాయని చెప్తున్న పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిగావర్గాలు ఎందుకు సమాచారం ఇస్తాయి? పవన్ కళ్యాణ్ ఒక ఎంపీ కాదు.. ముఖ్యమంత్రి కాదు... ప్రధానమంత్రి కాదు. లేదా ఎటువంటి బాధ్యతయుతమైన పదవిలో కూడా లేని పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరిం చాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న ఇటువంటి వ్యాఖ్యలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. నిజంగా కేంద్ర ప్రభుత్వ నిఘువర్గాలు పవన్ కళ్యాణ్ కు హెచ్చరికలు చేసి ఉంటే ఆ వివరాలు మొత్తం బహిర్గతం చేయాలన్నారు. రాబోయే రోజులలోనైనా పవన్ కళ్యాణ్ వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకోకుండా కేవలం చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ ని చదివి వినిపిస్తే చంద్రబాబు నాయుడు నుండి పవన్ కళ్యాణ్ కు ప్యాకేజీ అందు తుందేమో కానీ, ప్రజల నుండి మాత్రం పవన్ కళ్యాణ్ కు ఎటు వంటి రాజకీయ మద్దతు ఉండదని, రాబోయే రోజులలో కూడా పవన్ కళ్యాణ్ ఎక్కడ గెలవకుండా రాజకీయ అధోగతి పాలవడం ఖాయం అన్నారు .